95814 19999
చట్టం సాహితీ లోకం

## నర్తించని మయూరం.



కపటపు యుగంలో నటించలేని మయూరం, నర్తించలేకపోతున్నది.
ఒకనాటి ఆకుపచ్చని అడవి మధ్యలో మయూరి స్వేచ్ఛగా తిరిగేది.
నర్తించే మయూరము యొక్క అందాల శిఖి కలిగించేది ఆశ్చర్యాన్ని.
దాని హొయలు, లయలు ఎంతగానో ఆకర్షించేవి జీవుల సమూహాన్ని.
మానవుని అత్యాశల మధ్య దోపిడీకి గురై కృశించి, తగ్గిపోయింది అడవి.
తొలుత అవసరాల కోసం అడవిని నరికిన మనిషి ,చివరకు పెట్టాడు కొరివి.
ఎత్తయిన జలపాతాల హోరు, పచ్చని వృక్షాల అందాల జోరు ఒకనాడు.
కలుషితమైపోయిన జలపాతపు నీరు, వెక్కిరిస్తున్న మొండి మొద్దులు ఈనాడు.
అడవి తన సౌందర్యంతో పాటు కోల్పోయింది, తన సజీవ స్వభావాన్ని.
మానవుడి చేతిలో దారుణంగా దెబ్బతిన్న పచ్చదనం ,మార్చేసింది కాలాన్ని.
అడవి కోల్పోయింది తన సహజత్వాన్ని. అభివృద్ధి పేరుతో అద్దారు కృత్రిమత్వాన్ని.
ఆఖరికి మేఘాలను అడ్డుకొని, వర్షాన్ని కురిపించే పర్వతాల్ని కూడా కబళించాడు.
తన దురాశకు అంతం లేకుండా, పంచభూతాలను చెరపట్టాడు మానవుడు.
నేడు మానవునికి సహకరించకుండా ఋతువులు కూడా మారిపోతున్నాయి.
ఒకనాడు మానవునిపై కరుణ చూపిన గ్రహాలు గతులు తప్పుతున్నాయి.
అంతా చూస్తూనే ఉంది మయూరం. అంతరంగంలో బాధపడుతూనే.
మానవుని చూసి జాలి పడుతున్నది, వారి తప్పులను కరుణిస్తూనే.
ఒకప్పుడు ఆనందంగా నర్తించే మయూరాన్ని చూసి మైమరిచిపోయాడు మానవుడు.
ఇప్పుడు అదే మయూరాన్ని కోసుకొని ,తినే స్థాయికి దిగజారి పోయాడు.
ప్రకృతి సౌందర్య శోధన, ఆస్వాదన అసలే మరిచిపోయాడు మానవుడు.
తాధ్యాత్మీకరణ, ప్రేమించే స్వభావం దరికి రానీయని నేటి జనుడు, జడుడు.
పాపం, మయూరం కలిసొచ్చే కాలం కోసం చూస్తూ శిఖి విప్పి నర్తిస్తున్నది.
రాబోయే కాలంలో మానవుడు పడే ఇబ్బందులను తలచుకొని చింతిస్తున్నది.

రచన: ముక్కా సత్యనారాయణ
పెనుగంచిప్రోలు,
ఎన్టీఆర్ జిల్లా .

95814 19999
చట్టం సాహితీ లోకం




## అశ్రుకలం :

నేను లోకం కోసం
కన్నీరు కారిస్తే..
అది రాసేసిరాగా...
"కవిత్వం"
దాల్చింది
నేను నా కోసం
దుఃఖించుంటే
అది
"స్వార్థ రూపం"
దాల్చేది
"నేను లోకం కోసం
రోధించాను.."
అందుకే
ధర్మరూపం
దాల్చింది...
నా రచనలు
అణాగారి
పోయ్యాయా?
నా సేవలు
అంతరించి
పోయ్యాయా?
నా ఉద్యమాలు
స్తంభించి
పోయ్యాయా?
నా విప్లవాలు
అడుగంటి
పోయ్యాయా?
నా అక్షరం
అందరిని
మందలించలేదా?
నా కలం
అందరిని
మేల్కొకోల్ప లేదా?
నా రుదిరం
అందరికోసం
పరితపించలేదా?
అందరి కోసం
స్పందించలేదా?
నా కండ్లు
కారితే
పేపర్లు నిండాయి..!
నా కండ్లు
అలిసిపోతే
ప్రజల
గుండెల్లో
కాంతులు
పుట్టాయి
నేను కన్నీటిని
సిరగా
రాస్తూ పోతే
ప్రజల జీవితాలు
రమ్యంగా
మారాయి
అందుకే
మారని ముద్ర
కేసరి
మర్చిపోలేని
మార్పు
కేసరి
కరిగిన
అరిగిపోని
సిరా కేసరి
నిత్యం రగిలించే
కలసిరా కేసరి
మీ
తెలంగాణ కేసరి...
ఒప్పుకోదగ్గ
మెప్పుకోలు..
కేసరి రచనలు...
కేసరి కలం
కాదేప్పుడు
"అశ్రుకలం "
చరిత్రలో
కేసరిది
"నిరంతర కలం "
" నిలిచివుండే కలం "

డా, కందుల సుధాకర్
తెలంగాణ కేసరి,
సేవారత్న,
స్వర్ణ నంది అవార్డు గ్రహీత,
సోషల్ రిఫార్మర్,
మాన విలువల
సందేశకుడు,
ఖమ్మం జిల్లా
9390708322.

95814 19999
చట్టం సాహితీ లోకం

## విధ్వంసక ముఖచిత్రం



-ఉపగ్రహం సఫలంతో ఆనందం
-అణుబాంబు ప్రయోగించక పరమానందం
-హృదయంలో సున్నితతత్వం, ప్రేమలో గ్రుడ్డితనం, మనసులో భద్రత లేని తాకట్టు
-చీకటి వెలుగుల చిందులాట
యుద్ధంలో రాజీ అనేది లయ లేని పాట
-రాయభారం బేరసారం ఇరువురికి చెరో మాట, -ఆర్థిక వ్యవస్థల విధ్వంసక ముఖచిత్రం
ఫలితాలు మాత్రం ఎవరికి పట్టని గణితం,
-నాకు పసి వయస్సు ప్రసాదించు
శాస్త్ర విజ్ఞానాన్ని దుర్వినియోగ పరుస్తా
-విద్యలను, నైపుణ్యాలు, ఉపాధిని అవిద్యలుగా మార్చే గద్యం నేర్పుతా,
నైతికత పాఠ్యాంశంగా మృగ్యం
-గతి,మతి, లేని అంకెల ప్రగతి
-సంఖ్యల రంకెలుతో మెలికలు,
గుణాత్మకత పట్టని ఏ లికల పీలికలు,పిల్లలు,
-ద్రవ్య, కోశ విధాన రూపకర్త అనాది నుండి వర్తమానం వరకు మానవుడే
-ఇచ్చినా..మరలా పుచ్చు కొంటాం,డ్రగ్స్, పుచ్చు విత్తనాల సరఫరా, పంపిణీ చేస్తున్నట్లుగా
-నేను నాయకుడుగా తయారు చేశారు,జన్మించలేదు
-అందుకే అర్థం,పరమార్థం, సార్థకత, సంతులిత పై పాక్షిక అవగాహన,
-నేను విదేశీ మారక ద్రవ్యాన్ని డాలర్లను అర్జించా
-మేడలు, హోటల్స్, బార్లు,బహుళ జాతి సంస్థలు,పబ్లు, క్లబ్స్
పెట్రోల్ బంకులు, రియల్ ఎస్టేట్స్ కట్టించి ఆర్జిత మూలాలకు శిల, శిల్పం అయ్యాను -
-క్షుద్ర సాహిత్యానికి పెద్దపీట వేసి, అశ్లీలత కు తలుపులు తెరిచి మనిషిగా పతనము అయ్యా..
-స్వీయ సమీక్షలో పఠనం,అధ్యయనం లేదు, కనుక రాణింపు కోసం, మనుగడ కోసం
సంకుచిత భావాలుపై దృష్టి సారించా,రంగుల వేశా, మార్చా ,కూర్చా
-హత్యలు,దోపిడీలు,కుల,మత,వర్గ,వర్ణ, ప్రాంతీయ, ఈర్ష్య, విచక్షణ ద్వేషం విషం క్రక్కుతూ ఆకాశానికి ఉమ్ము వేసే ప్రయత్నం,
-నాగరికతను నట్టేట ముంచా
-దుర్మార్గ విష సంస్కృతికి పీట వేసి,మానవ విధ్వంసక ముఖ చిత్రానికి నిర్మాణం చేపట్టా..

చందు ఆంజనేయులు ,
విశ్రాంత ప్రాచార్యులు..
సామాజిక విశ్లేషకులు,

95814 19999
చట్టం సాహితీ లోకం

## ప్రగల్భాలు



డబ్బాలు పబ్బాలు
సుత్తి సుదారాలు
మ్యాటర్ లేకున్నా మాటల
కోటలు దాటుతాయి
తిమ్మిని బమ్మిని చేసే
గాలి మేడలు కట్టే
గప్పాలు గంగిరెద్దు లా
గాండ్రింపులు
కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు
సూక్ష్మం సుదీర్ఘంగా
కనికట్టు మణికట్టు
మసి పూసి మారేడు కాయ
చూపుతూ
స్వార్థం అసమర్థత
కానరాని దాగుడు మూతలు
చెప్పేవి శ్రీరంగ నీతులు
చేసేది శూన్యం
అవలీలగా అవతరించెందుకు
అదృష్టం నమ్ముకొని
ఆడంబరం తో ప్రతి క్షణం
పై పై మెరుగులతో
ప్రగల్భాలు పలికే శుంటలు
ఎందరో మరెందరో ...

డి చాంద్ బాషా రచయిత

95814 19999
చట్టం సాహితీ లోకం

## మధుర జ్ఞాపకాల వర్షం



చిరునవ్వుల చిరునామాలు బాల్యం, యవ్వనాలు
అల్లరి ఆటల అనంత కావ్యము మన చిన్నతనం.
మట్టిలో మాణిక్యాలను వెతికిన ఆ అమాయకపు రోజులు,
అమ్మ పాడే జోల పాటలో కరిగిపోయిన కలత రాత్రులు.

?కాగితం పడవలపై మోయలేనంత ఆశల ప్రయాణం,
వాన చినుకులతో సాగించిన ఆ వయసులోని స్నేహం.
బడి దోస్తులతో పంచుకున్న ఆ ఒక్క ముద్ద రుచి,
మరచిపోలేని ఆ మధుర జ్ఞాపకాల అమూల్య నిధి.

?కాలం మలుపులో అడుగుపెట్టింది ఉరకలెత్తే యవ్వనం,
కలల సాగరంలో అలలుగా ఉరుకులెత్తి ఎగసిన కొత్త లోకం.
ఆశల రెక్కలు కట్టుకుని నింగిని తాకాలని తపన,
ప్రేమ అన్న రెండక్షరాల చుట్టూ తిరిగిన మనసు గమన.

?తొలి పరిచయం ఇచ్చిన ఆ చిన్నపాటి తత్తరపాటు,
గుండె చప్పుడు పెంచిన ఆ అందమైన అలజడి గూడు.
లక్ష్యాల వేటలో సాగిన నిరంతర పోరాటాలు,
స్నేహితుల తోడుంటే చాలు అనుకున్న ఆ అల్లరి వేళలు.

?చిన్ననాటి చిలిపితనం.. యవ్వనపు భావోద్వేగం,
రెండూ కలిస్తేనే కదా మనిషి జీవితానికి అవుతుంది సంపూర్ణ గీతం.
మళ్ళీ రాని ఆ కాలం, చెరిగిపోని ఆ సంతకాల వర్షం,
గుండె లోతుల్లో భద్రంగా దాచుకున్న తీపి జ్ఞాపకాలు కురిసే వర్షాల ప్రపంచం.

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
టైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో,
షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా

95814 19999
చట్టం సాహితీ లోకం

## అక్కడ అగ్గికి కాలినవి గుడిసెలు కాదు



పేద వాడి గుండెల్లో దిగిన బాడీసెలు
ఒక్కో ఇంటి నుండి కూలిన ఇటుకలు
ఒక్కో కంటి నుండి కారిన అశ్రువులు

కాలిపోయే కొమ్మ మీద వాలిన పక్షులు
రాలిపోయిన ఆకుల లాంటి బతుకులు
కన్ను తెరిచి చూసే లోగానే అగ్గికి ఆహుతి
కాపాడుకుందాం అనే లోగానే బ్రతుకు బుగ్గి

దోసిట నీటితో నైనా మంటలను అదుపు చేయాలనే
ఆక్రందన
తన గూడు చెదరకుండా కాపాడుకోవాలనే పిచ్చుక
కార్యసిద్ధి
కాలిపోయి బూడిదపాలైన నోట్ల కట్టలు
పట్టుకొని విలపించిన బాలిక హస్తాలు

ఓటుకు మాత్రమే గుర్తొచ్చే పేదవాడు పెద్దవాడు
కాలి గోటికి కూడా పనికి రాడని తెలుసుకున్న గొప్పవాడు
ఒక్కరోజు మాత్రమే నీవు వాడి అవసరం
తీరిపోయాక నీవు వాడికి అనవసరం

అడుక్కోవడానికా వాడిని అందలం ఎక్కించింది
ఆదుకోవడానికా వాడి చేతికి కర్రను అందించింది
రాజ్యాధికారం రాతల్లో కాదు చేతల్లో చూపు
నీ బ్రతుకు రాతను నీవే రాసుకొని దారి చూపు

కాలిన ఇళ్ళతో ఒకడి భవిష్యత్ అంధకారం
మళ్ళీ తిరిగి రావడానికి పడుతుంది ఒక యుగ కాలం
రాబందుల చేతుల్లో పెట్టిన పసి జీవితాలు
ఎదగనీయకుండా తొక్కి పెట్టే పెనుభూతాలు

- లోక విరోధి
నారాయణపేట

95814 19999
చట్టం సాహితీ లోకం

## చదువు - కొంటున్నారా !?



1.
విద్య వ్యాపారమై పోయెను
నైతిక విలువలవియె కరగెను
ర్యాంకు మార్కుల గోల పెరిగెను
తల్లిదండ్రుల ఖర్చు పెరిగెను

2.
విలువల చదువు లేని తరుణం
జ్ఞానమున్నా చెడును మార్గం
మానవ బంధములు అసహజం
చదువు కొంటే ఇదే సత్యం

3.
చదువుకునేటి తీరు ముఖ్యం
ఉన్నత మార్గ మైన పూజ్యం
జనన సంస్కారమే క్షేమం
వినయ విధేయతలే శరణం


4.
విద్య కొన పేదలకసాధ్యం
మధ్య తరగతిదిదే వైనం
విలువ సర్కారు బడి సొంతం
ఉచిత చదువన కోరదు మనం

5.
కొనే చదువుల వెనుకబోతే
అమ్మ మమ్మీ, నాన్న డాడీ
మనిషి మనసులు లోహ రోబోల్
విలువల విద్య మనకవసరం!

6.
తల్లిదండ్రుల నిర్ణయాలే
భవితబాటకు స్వర్ణ లక్ష్యాల్
ఉచితమంటే విలువ గలదని
సృజన శక్తులు మేళ వించే
ప్రభుత్వ బడులె సంతు ప్రతిభకు
పూర్ణ జ్ఞానపు గుడులనెఱుగుము!

రచన:
మహేంద్రాడ సింహాచలాచార్య
స్కూల్ అసిస్టెంట్ తెలుగు
(టెక్కలి) శ్రీకాకుళం జిల్లా
9703483648

95814 19999
చట్టం సాహితీ లోకం



## గాజుల సవ్వడి!

గాజులు శుభానికి సూచకం
ఇవి స్త్రీలకు మంగళకరం
వివాహిత స్త్రీ చేతికి గాజులు
ఇంటికి సౌభాగ్యం, ఐశ్వర్యం

గాజులు కదలికల శబ్దం
నాదబ్రహ్మకు సంకేతం!
ఇంట్లో సానుకూల శక్తికి
చేతి రక్తప్రసరణకెంతో లాభం!

చేతి గాజుల గలగలల శబ్దం
మనసుకు ఇచ్చును ప్రశాంతత
అది స్త్రీలకు సంతోషం, చైతన్యం
జీవితం కలిగించును ఉల్లాసం!

గాజులు తీసేయడం అనేది
శోకానికి సూచిక అవుతుంది!
గాజులు స్త్రీ యొక్క సంస్కారం
సౌందర్యమును పెంచుతాయి!

గాజులు నిరంతరం కదులుట
జీవిత నిత్యచలనానికి సూచిక!
ఖాళీ చేతులకు గాజులు ధరించడం
పూర్ణత్వం అనే భావనకు నిర్దేశిక!

ఈ.వి.వి.ఎస్. వర ప్రసాద్
కవి, తెలుగు ఉపాధ్యాయుడు
తుని. (కాకినాడ జిల్లా)
కలం పేరు : వరశ్రీ



